విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, అక్టోబరు 2025

మహిళా సమాఖ్యను బలోపేతం చేయండి..

పార్టీకి పట్టుకొమ్మలు ప్రజా సంఘాలు సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల : సీపీఐ బలోపేతం కోసం మహిళా సమాఖ్యను పటిష్టపరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అన్నారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్వతీ ప్రసాద్ పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ మండల స్థాయి జిల్లా స్థాయి వరకు మహిళా సమాఖ్య కమిటీలను అన్ని గ్రామాలలో విస్తృతపరచాలన్నారు. సిపిఐ పార్టీకి పట్టుకొమ్మలు ప్రజాసంఘాలని, ప్రజా సంఘాలను గ్రామస్థాయి నుండి చెట్టుకు ఏర్లు బలకొనే విధంగా సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా సంఘాలు నిర్మాణ రంగంలో పట్టు సాధించాలని, మహిళల సమస్యలపై నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, రాస్తారోకోలు, చేపట్టాలన్నారు. మహిళా సమాఖ్య లేని మండలాలలో జిల్లా నాయకుల పర్యవేక్షణలో మండల కమిటీలకు పునాదులు వేయలన్నారు. పునాది పటిష్టంగా ఉన్నప్పుడే బిల్డింగ్ భద్రంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్యటౌన్ ప్రధాన కార్యదర్శి జానకి, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి, టౌన్ అధ్యక్షులు యశోదమ్మ,రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి శారద, పద్మ, జరీనా, మౌనిక, దీపిక,రజియా, జానూ, హసీనా, హాజీబూ, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

లేకుంటే నవంబర్ 3 నుంచి "సమ్మె"

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : మునిసిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య, స్కూల్ స్వీపర్లు వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామికి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఆందోళనలు నిర్వహించినా నేటికీ ఏ సమస్య పరిష్కారం కాలేదని సమ్మెకు పోవాలని ఏఐటీయూసీగా నిర్ణయించడం జరిగిందన్నారు. అందుకే సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులకు సమస్యలు పెరగడమే కానీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రధానంగా అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. 60 సవంత్సరాలు నిండిన మరియు చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని గత రెండు సంవత్సరాలుగా అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.మున్సిపల్ స్కూల్ స్వీపర్లు ,వాచ్మెన్లను ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికుల బకాయి ఉన్న డిఏలు, సరెండర్ లీవులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, నాయకులు నాయుడు, శివకృష్ణ, ప్రసాద్, రఫీ, ఎర్రప్ప, తిరుమలయ్య, శ్రీరాములు, నాగభూషణ, శివా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి గొంతుక ఐదుకల్లు సదాశివన్

వర్ధంతి సభలో డి.జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పేదవాడి సమస్యను పాలక వర్గాల దృష్టికి తీసుకెళ్లే గొంతుకగా పనిచేసిన కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. అనంతపురం నగరంలో సిపిఐ కార్యాలయంలో నగర కార్యదర్శి ఎన్.శ్రీరాముల అధ్యక్షతన ఐదుకళ్ళు సదాశివన్ 37 వర్ధంతి సభ జరిగింది. సదాశివన్‌కు సిపిఐ, రైతు సంఘం, ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,మహిళా సమాఖ్య ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సీపీఐ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మెలిగిన ఐదు కళ్ళు సదాశివన్, వి.కె. ఆదినారాయణ రెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి,తరిమెల నాగిరెడ్డి, గుత్తి రామకృష్ణ సమకాలీకుడిగా పేదవాడి పక్షాన పోరాటాలు చేసిన యోధుడిగా సదాశివన్‌కి పేరు నిలిచిపోయిందన్నారు. పదవులు కాదు సమాజంలో మార్పు కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా, జమీందారు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ఐదుకల్లు సదాశివన్ ఒకరిని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులు కూడా పార్టీకి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ఐదుకళ్ళు సదాశివన్ జిల్లాలో భూస్వాముల ఆధీనంలో ఉన్న మిగులు భూములు అర్హులైన పేదలకు దక్కాలనే నినాదాన్ని సదాశివన్ నిజం చేశారని ఆయనకే దక్కుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి మాట్లాడుతూ స్వార్థ పరుల పాలకుల పాలనలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రజా పక్షాన పోరాటం చేసిన పెద్ద విప్లవ యోధుడని కొనియాడారు. ఐదుకళ్ళు సదాశివన్ తనయుడు రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, వికె. ట్రస్ట్ అధ్యక్షులు వి.కె.రంగారెడ్డిలు, న్యాయవాది వేణుగోపాల్ డాక్టర్ చెన్నకేశవులు సంతాప సభలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు సభ్యులు సి.లింగమయ్య బి.రమణయ్య,శ్రీశైలం రాజేష్ గౌడ్, జాన్సన్ బాబు,సంతోష్ కుమార్,ఈ. కుల్లాయిస్వామి,నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, బాగ్యమ్మ, అల్లీపీరా, రామాంజనేయులు, జయలక్ష్మి, వరలక్ష్మి, రాజు మున్నా, ఆఛారి పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్

విశాలాంధ్ర-గుంతకల్లు: నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 23వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి రూ.14,76491 ఏడుగురు నిరుపేద లబ్ధిదారులకు అందించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ప్రాధాన్యత మన గుంతకల్లుకు ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. మొత్తం రెండు కోట్ల 51 వేలు ఇవ్వడం జరిగింది. అవ్వ తాతలు 1వ తారీఖు రాగానే నెల జీతం లాగా రూ.4 వేలు పింఛను, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూ.15లకే అన్నా క్యాంటీన్ల ద్వారా కడుపు నింపుతున్నాడని గుర్తు చేశారు.

ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలి

సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-నార్పల : ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని సిపిఐ నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగకరమైన ఆరోగ్యశ్రీ కార్యక్రమం పట్ల రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి పేదప్రజల కు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోవడంతో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోకుండా చూడాలని కోరడం జరిగింది.అనంతరం పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు చాపల రామంజి, సాకే సుధాకర్, పెద్ద పెద్దయ్య, సూరి, ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి నవీన్, నాగరాజు, నరసింహ నారా యణప్ప, పెద్దక్క, సుందరమ్మ మదరబి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా, బెల్టు షాపులను నిర్మూలిద్దాం..

మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్రంలో నాటు సారాన్ని బెల్టు షాపులని నిర్మూలించి గ్రామాలను కాపాడుకుందామని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని అన్నారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పార్వతీ ప్రసాద్, పద్మావతిలు, హాజరయ్యారు. కల్తీ మద్యం వల్ల కుటుంబాలు కకా వికలమవుతున్నాయని, ప్రభుత్వం పాలకులు ఆదాయాన్ని చూసుకుంటున్నాయే తప్ప ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచి బెల్ట్ షాపులను గ్రామానికి నాలుగు షాపులను విస్తరించి మధ్యమాంధ్రప్రదేశ్‌గా మార్చారని దుయ్యబట్టారు. గంజాయి లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని నేడు గంజాయితో నిండిన గ్రామాలుగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ గంజాయి సేవించి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆంధ్రప్రదేశ్లో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, నాయకులే అక్రమ సంపాదనకు ఆద్యం పోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో నాయకులు అక్రమంగా దాచుకో దోచుకో అన్నచందంగా తయారైందన్నారు.

వామపక్ష పార్టీల ప్రోద్బలంతోనే ఆర్టిఐ చట్టం అమలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ప్రభుత్వ సంస్థలలో పారదర్శకత అవినీతి నిర్మూలన లక్ష్యంగా వామపక్ష పార్టీల ప్రోద్బలంతోనే యూపీఏ ప్రభుత్వం 2005 సమాచార హక్కు చట్టం అమలులోనికి తెచ్చిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు అన్నారు. కుందుర్పి మండల కేంద్రంలో సోమవారం ఆర్టిఐ ఆవిర్భావ సభ జాకీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ గౌరవ అధ్యక్షులు బి కే గోపాల్ గౌరవ సహాయ కార్యదర్శిలు ఈరన్న, కోదండ, మండల అధ్యక్షులు శ్రీనివాసులు సహాయ కార్యదర్శులు బిసలప్ప, ప్రకాష్ సలహాదారులు రామకృష్ణ కవిత కోశాధికారి గోవిందరాజులుతో కలిసి వారు మాట్లాడరు. ప్రభుత్వ సంస్థలలో సమాచారం తీసుకోవడం పౌరుల హక్కు అన్నారు. ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారం లో అధికారుల నిర్లక్ష్యం తగదు అన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం లో అధికారులు విఫలమయ్యారని వారు దుయ్య బట్టరు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే దేయంగా మండలంలో ఆర్టిఐ కమిటీ పనిచేస్తుందని, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఆర్టిఐ కమిటీని ఆశ్రయించవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం వినతిపత్రాన్ని డి,టి తిప్పేస్వామి, ఎంపీడీవో, ఐకెపి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ కమిటీ సభ్యులు రామదాసు, నాగభూషణ, బోర్ల నాగరాజు, నాగరాజు, హనుమంత రాయుడు, రమేష్, కిష్టప్ప, రామరాజు, గంగాధరప్ప,రాజు మహాదేవి, గౌతమి, దేవీరమ్మ, సుమలత పాల్గొన్నారు.

కార్మికులను తొలగిస్తే ఉద్యమం ఉధృతం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మెడికల్ సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులను తొలగించేందుకు కాంట్రాక్టర్ కుయుక్తులు పన్నుతున్నారని అదే జరిగితే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృత స్థాయికి చేరుతుందని కాంట్రాక్టర్ గ్రహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్ హెచ్చరించారు. ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డులకు నూతనంగా కాంట్రాక్టు భాధ్యతలు తీసుకున్న వెంటనే కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవుట్సోర్సింగ్ కార్మికులకు 60 సవంత్సరాలు పదవీ విరమణ వయస్సు ఉండగా మెడికల్ శానిటేషన్ కార్మికులను 50 సంవత్సరాలకే తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరిస్తే ఇక్కడ బెదిరేవారెవ్వరూ లేరని ఘాటుగా హెచ్చరించారు. 10 సంవత్సరాల ముందే తొలగించే చట్టాలు ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయని విమర్శించారు. కార్మికులను సెక్యూరిటీ గార్డులకు జిఓ నెం 138 ప్రకారం ఈపిఎఫ్, ఈఎస్ఐ కలుపుకొని రూ. 18600 వేతనం ఇవ్వాల్సి ఉండగా తక్కువ వేతనం ఇస్తున్నారన్నారు. ప్రతినెలా వేతనాలు ఈపిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించాలన్నారు. ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వెలుగు కృష్ణుడు,మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్,నాయకులు శోభా, వన్నూరు, నారప్ప, అంజలి, ఫామీదా, లక్ష్మిదేవి, తేజస్విని, శివ,రేష్మా తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై సీపీఐ ఆధ్వర్యంలో దీక్షలు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో సామూహిక దీక్షలు చేపడుతున్నామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బిగోవింద్ అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవింద్, ఏఐటియుసి జిల్లా నాయకులు మహేష్ తోపాటు పట్టణ కార్యవర్గ నాయకులు కే దేవేంద్ర, ఈశ్వరయ్య, వెంకటనాయక్, పుల్లయ్య దైమం డ్నూరు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవింద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణము పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వివక్షతకు నిరసనగా 14 -10 -2025 నుండి సామూహిక దీక్షలు జరుగుతాయని ఈ దీక్షలు ప్రారంభించదానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ.జగదీష్ పాల్గొంటున్నారనీ అన్నారు. గుంతకల్లు పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులు పడుతున్నా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన, గుంటకల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రజా ప్రతినిధుల మినిస్టర్లకి, ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్లకి స్థానిక అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు నిరసన ద్వారా సమస్యలను తెలియజేసిన పట్టించుకోనే పాపాన పోలేదని, కావున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దీక్షలకు పూనుకున్నామని, అన్ని రాజకీయాలకు అతీతంగా గుంతకల్లు పట్టణాన్ని అభివృద్ధి దిశలో ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు, ప్రజలు, మేధావులు స్వచ్ఛందంగా సీపీఐ పార్టీ చేపట్టినట దీక్షలకు సంఘీభావం తెలపాలని అన్నారు. గుంతకల్లు పట్టణ అభివృద్ధికి సహకరించ వలసిందిగా కోరుతున్నాంనీ అన్నారు.

టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్

విశాలాంధ్ర-తాడిపత్రి: టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తాసిల్దార్ సోమశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అప్పటి ప్రభుత్వంలో ఇళ్లు లేని నిరుపేదలకు టిడ్కో ఇల్లు పంపిణీ చేస్తామని, నిరుపేదలతో డబ్బులు వసూలు చేశారు. కానీ ఇల్లు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు పంపిణీ చేయకపోగా, లబ్ధిదారులతో బ్యాంకుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దీంతో నిరుపేదలైన లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా డబ్బులు కట్టించుకున్న ప్రతి లబ్ధిదారుడికి, టిడ్కో ఇల్లకు మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర, రత్నమయ్య, అబ్రహం, ఈరన్నారాయణ పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను వాడుదాం..

విశాలాంధ్ర-రాప్తాడు: బహిరంగ మార్కెట్లో లభించే స్వదేశీ ఉత్పత్తులను వినియోగించుకొని జీఎస్టీని సద్వినియోగం చేసుకుందామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. రాప్తాడు మండలంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కు థీమ్ తో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్, ఏఓ భానురేఖ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసవద్దు..

విశాలాంధ్ర-పామిడి: డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ శాఖ ఎస్సై హనుమంతు విద్యార్థులతో మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలు కలుగుతాయన్నారు. పాఠశాల హెచ్‌ఎం కె.రామ్‌కుమార్ పాల్గొన్నారు

గిరిజన గ్రామాలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: గిరిజన గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బంజారా సంఘం నాయకులు ఎస్కే కేశవ నాయక్ సోమవారం అనంతపురంలో కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ధర్తీ అబ జన జాగృతి ఉత్కర్ష అభియాన్ పథకంలో రూపా నాయక్ తండా, వెంకటం పల్లి చిన్న తండాలను ఎంపిక చేశారని అయితే ఏడాది గడిచినప్పటికీ తండాలలో ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలియజేశారు. స్పందించి తక్షణమే 22 అంశాల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి గిరిజనాభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సేవా గడ్ ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, బంగి దుర్గ, తదితరులు ఉన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని సోమవారం కేజీబీవీ స్కూల్, డి. హీరేహాళ్ జ్యోతిబాపూలే పాఠశాలలో బాలికల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆహారం, ఆరోగ్యం, విద్య, పరిశుభ్రత, సైబర్ క్రైమ్ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శిల్ప కేజీబీవీ, అంగన్వాడి వర్కర్, రజిని ఎస్.రూప భాగ్యవతి పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-విడపనకల్లు : మాళాపురం గ్రామం ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ చేయుటకు అవసరమైన స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచ్ ఆశాలత ఆధ్వర్యంలో విడపనకల్లు తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వాల్మీకి మహర్షి దైవభక్తి, సాంస్కృతిక విలువలు ప్రజలకు అందించేందుకు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ఎంతో ఉత్సాహంగా ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాజప్రసాద్, ధనుంజయ, మీసేవ నాగరాజు, కేసన్న, గోపీనాథ్, హెూటల్ రాముడు, పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: గతంలో యువగళం పాదయాత్రలో భాగంగా నాటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు యానిమేటర్లు కాలపరిమితి సర్క్యులర్ తొలగించాలని వినతిపత్రం అందచేశారు. ఇప్పుడు యానిమేటర్ల కాలపరిమితి తొలగించడంతో యానిమేటర్లు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అయితే వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో లేకపోవడంతో నిరసనకు దిగారు. సి.సిలు మాట్లాడుతూ మీరు వచ్చిన పని చూసుకొని పోవాలి కానీ మమల్ని అడగడానికి మీరు ఎవరు అని నిర్లక్షంగా సమాధానం చెపుతూ కార్యాలయం నుంచి బయటకి వెళ్ళి పక్కనే ఉన్న కస్తూరిబా స్కూల్ ఆవరణలో కూర్చుని కాలక్షేపం చేయడంతో అక్కడ ఉన్న యానిమేటర్లు అంత విస్తుపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సి.సిలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలని ఎంపీడీవో విజయభాస్కర్, తహసిల్దార్ ముని వేలుసూచించారు.ఏలంజి ఎంపిటిసి తిమ్మప్ప మాట్లాడుతూ తమకు ఎలాంటి గౌరవం లేదని, రెండేళ్లుగా గౌరవ వేతనం కూడా ఇవ్వలేదని, మూడు నెలలకు ఒకసారి సమ వేశానికి మాత్రమే పిలుస్తున్నారన్నారు. ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఎంపీటీసీలకు జీతాలు పెట్టామని అవి ట్రెజరీ లో ఉన్నాయని సమాధానం చెప్పారు. మరోసారి మండల తీర్మానం చేసి జిల్లా పరిషత్ కు పంపుతామన్నారు. సింగేపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలకు స్థలం కేటాయించాలని కోరగా, తాసిల్దార్ ముని వేలు పాఠశాలకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయ భాస్కర్, ఈఓపీఆర్డీ దాస్ ఎంఈఓలు ఈరన్న, మల్లికార్జున, పంచాయతీ రాజ్ జెఈఈజగదీష్ వ్యవసాయ అధికారి సాయికుమార్ పాల్గొన్నారు.

సిబిఐ దర్యాప్తు చేయాలి..

విశాలాంధ్ర-కణేకల్లు: వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు. కణేకల్‌లో సోమవారం నకిలీ మద్యం గురించి మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కుటీర పరిశ్రమలాగా నారా వారి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. నకిలీ మద్యంపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపించాలని వైసీపీ తరుపున డిమాండ్ చేశారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐ ఉమాబాయికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కణేకల్, బొమ్మనహల్ మండల సర్పంచులు ఎంపీటీసీలు మండల ప్రజా ప్రతినిధులు అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణల వల్ల కోట్లాదిమందికి లబ్ధి : ఎమ్మెల్యే కాలువ

విశాలాంధ్ర - గుమ్మఘట్ట: కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ద్వారా కోట్లాదిమందికి లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించుటకై బైక్ ర్యాలీని ప్రారంభించారు. కాలవ మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏటా దేశంలోని ప్రజానీకానికి సుమారు రూ.2 లక్షల కోట్ల సొమ్ము ఆదా అవుతోందని వివరించారు. ఈ విషయాన్ని అన్ని వర్గాలకు తెలియజేయవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు ఉందని ఆయన గుర్తు చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మూడు కార్యక్రమాలను నిర్వహించామన్నారు కలెక్టర్ ఆనంద్ కూడా ఇటీవలే రాయదుర్గం వచ్చి అవగాహన కల్పించారన్నారు. ఈనెల 16న కర్నూలులో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో గొప్ప బహిరంగ సభను నిర్వహించబోతున్నామన్నారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనబోతున్నారనీ తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు.

తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టరుగా అబ్దుల్ రహీం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల రాయలచెరువు గ్రామానికి చెందిన జనసేన ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రహీమాన్ తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టరుగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు అబ్దుల్ రహీం మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి జనసేన ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి యాడికి మండల జనసేన కన్వీనర్ సునీల్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా 6 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నానని రైతాంగం పైన అవగాహన ఉందని అన్నారు తన పరిధి మేరకు చైర్మన్ తోటి డైరెక్టర్లతో కలిసి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాడిపత్రి నాయకులు కిరణ్ నరసింహాచారి బైపిరెడ్డి దూధ్ వలి మధు ఆచారి వెంకటేష్ నాగభూషణం రసూల్ ఇమామ్ అయూబ్ మణికంఠ జనసైనికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, అక్టోబరు 2025

సాగులో ఉన్న దళితులకు భూ పట్టాలివ్వాలి..

విశాలాంధ్ర-పుట్టపర్తి: రైతులకు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, కదిరప్పలు పేర్కొన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, కదిరప్పలు మాట్లాడుతూ ఓడిసి మండలం ఇనగలూరు గ్రామ పంచాయతీకి చెందిన ఉపాధి కూలీలు సాగు భూమి లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి బిడ్డల చదువులు మధ్యలో ఆగిపోవడం, ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.గత ప్రభుత్వాలు ఎప్పటికీ ఉపాధి కూలీలకు భూ పంపిణీ కార్యక్రమంలో స్థలాలు లేదా సాగుభూములు కేటాయించకపోవడం వల్ల ఈ పరిస్థితి మరింత కష్టతరం అయిందన్నారు. ఇనగలూరు గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ (సర్వే నంబర్261-1లో గల భూమిని పేద ఉపాధి కూలీలకు సాగు భూములుగా కేటాయించి పట్టాలు మంజూరు చేయాలన్నారు.సమస్య పరిష్కరించకుంటే త్వరలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంజినప్ప, లక్ష్మన్న, ఆది, బద్రి, గంగులప్పా, మహిళా నాయకులు మంగమ్మ, నరసమ్మ, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు పట్టాలివ్వండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ఎస్.రాయపురం గ్రామానికి చెందిన దళితులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్రరేఖ కింద ఉన్న దళితులు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని గుడిబండ తహశీల్దార్ శ్రీధర్‌కు రైతులతో కలిసి వినతిపత్రం అందించారు. తహశీల్దార్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ కొంకల్లు రెవిన్యూ గ్రామంలోని 178,180,181,182, సర్వే నంబర్‌లో గల భూములకు సాగులో ఉన్న ఎస్.రాయపూరం గ్రామానికి చెందిన 35 దళిత కుటుంబాల వారికి పట్టాలు మంజూరు కోసం సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి భూపట్టాలు మంజూరు చేయడానికి కృషి చేస్తానని.దళితులు సాగు చేస్తున్న భూమిలో గ్రామానికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి కుటుంబ సభ్యులు వన్ బి పట్టాదారు పాస్ పుస్తకం చేసుకుని ఇటీవల తిరిగి ప్రభుత్వానికి అప్పగించారని ఆర్డీఓకు నివేదిక పంపామని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, సిపిఐ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య,హనుమంత రాయుడు,దొడ్డ హనుమప్ప,రత్నమ్మ భీమప్ప,కదరప్ప, లక్ష్మప్ప, దొడ్డ హనుమంతప్ప పాల్గొన్నారు.

ట్రాక్టర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధు

విశాలాంధ్ర-ధర్మవరం: డ్రాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధు తెలిపారు. సోమవారం పట్టణం నుండి పలు ట్రాక్టర్లతో ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వద్దకు తమ నిరసనను తెలుపుతూ చేరుకున్నారు. అనంతరం మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ట్రాక్టర్స్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. గతంలో ఇసుక మట్టిని ప్రభుత్వమే అందించడంతో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వడం జరిగిందన్నారు.తద్వారా సొంత ఇంటి నిర్మాణం, గుడి నిర్మాణాలకు ఇసుకను తీసుకొస్తుంటే ట్రాక్టర్లను సీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాల్లో తరలిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేమంతా ఇదే ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణాలకు వారితో పాటు భవనకార్మికులకు కూడా ఉపాధినిస్తునారని తెలిపారు. కావున ట్రాక్టర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఆదినారాయణ, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ట్రాక్టర్ కార్మికులు రవికుమార్ రెడ్డి, చంద్రమౌళి, మహేష్,లోకేష్ నాగభూషణ నిఖిల్, తేజ, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ గ్రేడింగ్‌ల కుదింపుతో కార్యదర్శులకు మేలు

రాష్ట్ర మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పంచాయతీలను 5 గ్రేడ్ల నుంచి 4 గ్రేడ్లగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ తెలిపారు. ఈ విధానం వల్ల కార్యదర్శులు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిలో, సంక్షేమ జోడు గుర్రాల్లా పేరుపెట్టుస్తున్నారన్నారు. పంచాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్‌ల వల్ల కార్యదర్శులకు మేలు కలుగుతుందని తెలిపారు.

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

విశాలాంధ్ర-కొత్త చెరువు: రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి ప్రజా ప్రతినిధులతో కలిసి తలమర్లలో పొంగి ప్రవహిస్తున్న రాచెరువు మరువ వద్ద కొబ్బరికాయ కొట్టి పూలు, సారే గంగలో కలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ వర్షాలకు పొంగుతున్న చెరువు మరువ వద్ద వారు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజలాలు తీసుకొచ్చి అన్ని చెరువులను నింపే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు కార్యక్రమంలో జనసేన నాయకులు సాగునీటి సంఘం రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ తలమర్ల సొసైటీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, వెంకట రెడ్డి, నరసింహులు జయచంద్ర పాల్గొన్నారు.

ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరాల నిమిత్తం రిఫ్రిజిరేటర్ కావాలన్న సమాచారం మేరకు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కార్యదర్శి చందా జయ చంద్ర తన వంతుగా 18 వేల రూపాయలు విలువచేసే రిఫ్రిజిరేటర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్‌కు అందజేశారు. సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ మాట్లాడుతూ దాత చందా జయ చంద్రకు, రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఉదయభాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ హరి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు పథకాలను అమలు చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికులకు హామీ ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నేతన్న భరోసా రూ.25వేల పథకాలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఆర్డీవో మహేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హామీ ఇచ్చి 2 నెలలు పూర్తి అయినా కూడా ఇంతవరకు ఆ పథకాలకు సంబంధించి న విధి విధానాలను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదని, కావున 200 యూనిట్లు ఉచిత విద్యుత్, నేతన్నా భరోసా పథకాన్ని వెంటనే అమలు చేసి ఆదుకోవాలని, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యచ్యులు గుర్రం వెంకటస్వామి, చేనేత కార్మిక సంఘం నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు, ఆదినారాయణ, శ్రీనివాసులు, శివ, బాలరంగయ్య, రాజ, కేశవ పాల్గొన్నారు .

మెరిసిన యశోద పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: క్రీడా పోటీలలో భాగంగా హ్యాండ్ బాల్ పోటీల్లో యశోద పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ అను ప్, డైరెక్టర్లు రవీంద్ర పృధ్విరాజ్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈనెల 8 నుండి 13వ తేదీలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్ట్స్ కళాశాలలో హ్యాండ్ బాల్ బాలికల విభాగం అండర్ -14, అండర్ 17, అండర్ 19 జరిగిన పోటీలలో పాల్గొని అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో అండర్ 14 గిరి చరణ్ 8వ తరగతి, మోక్షిత రాజ నాయక్ ఎనిమిదో తరగతి, అండర్ 17లో తేజ సాయి రెడ్డి 9వ తరగతి, తన్మయశ్రీ 9వ తరగతి, అండర్ 19 లో హరిని తొమ్మిదవ తరగతి, జనప్రియ ఎనిమిదవ తరగతి ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరినీ డైరెక్టర్లు రవీంద్ర, పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐసిడిఎస్ అధికారి నారాయణరెడ్డి పై సమగ్ర విచారణ జరిపించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఎసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర సహాయకార్యదర్శి పోతలయ్య, పిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ నారాయణ రెడ్డి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పలువురు చీదరించుకునే విదంగా చేస్తున్నారన్నారు. వన్ స్టాఫ్ సెంటర్ నియామకాల్లోను ఎక్సపీరియెన్స్ నకిలీ సర్టిఫికెట్‌ను సృష్టించి ఒక్కొక్కరి ద్వారా దాదాపు 3లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయన్నారు.చిక్కిలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేసి నాసిరకం పోషకాలు అందిస్తూ చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.ఐసిడిన్ శాఖలో పనిచేస్తున్న అధికారులను గుప్పెట్లో పెట్టుకొని ఎక్కడైనా చిన్న తప్పిదలు జరిగిన, వారి నుంచి భారీగా వసూలు చేస్తూ కోట్లకు పండగలేత్తరన్నారు. ఈ అవినీతి అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జగదీష్ అనిల్,పిఎస్యు నాయకులు కేశవ సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని వెలిచెలమల పంచాయతీ వడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుపుల సోమశేఖర్ (24) అనే కౌలు రైతు సోమవారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడేళ్లుగా సోమశేఖర్ కౌలుకు భూమి తీసుకుని పంటలు పండించేవాడు. వరుసగా పంటలు పండక అప్పులు పెరిగి ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు.మృతుడి భార్య శ్యామల ఫిర్యాదు చేసింది.

స్మశాన వాటికను రక్షించండి

విశాలాంధ్ర-అమడగూరు : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో అమడగూరు దళితులకు స్మశాన వాటిక లేక దళితులు మరణిస్తే పూడ్చ దానికి స్థలం లేక ఒకరిద్దరిని పూడ్చిన స్థలంలోని మరల అదే స్థలంలోనే మరొకరిని పూడ్చాల్సి వస్తోందని, సర్వేనెంబర్. 1004లో 1.95 సెంట్లు స్మశాన వాటిక విస్తీర్ణం ఉండగా అందులో కొంత భాగాన్ని కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకోవడం జరిగిందని సిపిఐ ఉప కార్యదర్శులు పకీరప్ప, శివన్నలు తాసిల్దార్ రామనాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తాసిల్దార్ వెంటనే స్పందించి దళితుల స్మశాన వాటికను సర్వే చేయించి దళితులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగయ్య, వెంకట్ రాముడు, కిష్టమ్మ, గోవిందు, అనిల్, దళితులు పాల్గొన్నారు.

గోడ గడియారాలు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల : మండలం పరిధిలో ఉన్న ఓబుల్ రెడ్డి పల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోడ గడియారాన్ని అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు మన్సూర్ మాట్లాడుతూ ఇప్పటికే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆఫీసులకు గోడ గడియారాలు అందించామన్నారు. వైద్య సిబ్బంది ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన, సి.హెచ్.ఓ గీత, ఏ.ఎన్.ఎం అరుణ, బావాజీ పాల్గొన్నారు.

వైసీపీ డిజిటల్ బుక్ ఆవిష్కరణ...

విశాలాంధ్ర-చిలమత్తూరు : చిలమత్తూరు వైసీపీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపికమ్మ సూచనల మేరకు మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను డిజిటల్ బుక్‌లో పొందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్ మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యానికి గురైన పుట్టపర్తి మండలం బడే నాయక్ తండాకు చెందిన పవిత్ర భాయ్‌కి చికిత్సల 1,50,000 చెక్కును ఎనుములపల్లికి చెందిన జనార్ధనకు 20 వేలు, అమ్మనుగూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన చందనకు లక్ష యాభై ఆరువేల రూపాయల చెక్కును సోమవారం తలమర్లలో చెక్కులను. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, హరిప్రసాద్, వెంకట్రాముడు, సర్పంచ్ నాగరత్నమ్మపాల్గొన్నారు.

యానిమేటర్‌ను తొలగించండి..

విశాలాంధ్ర-రొళ్ల: గిద్దబొమ్మనహళ్లి గ్రామానికి చెందిన యానిమేటర్ తిమ్మరాజు మమ్మల్ని మోసం చేసి తాము చెల్లించిన నగదు బ్యాంకులో జమా చేయకుండా సొమ్మును కాజేశాడని అతడిని విధుల నుంచి తొలగించి స్వాహా చేసిన మొత్తాన్ని రికవరీ చేయించాలని మహిళా సంఘం సభ్యులనుడిమాండ్ చేశారు. గ్రామంలోని 15 మంది సభ్యులు కలిసి మారుతి మహిళా సంఘం, ధనలక్ష్మి మహిళా సంఘం ఏర్పాటు చేసుకొని సంఘం ద్వారా లోన్లు తీసుకుంటూ, దానిని వడ్డీతో సహా సక్రమంగా యానిమేటర్‌కు చెల్లిస్తూ వస్తు న్నారు కాని ఆ సొమ్మును స్వాహా చేశారని న్యాయం చేయాలని కోరారు.

నూతన జేసీగా మౌర్య భరద్వాజ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : నూతన జాయింట్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్థానిక కలెక్టర్ గారి బంగ్లాలో కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. భరద్వాజకు కలెక్టర్ శ్యాంప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు జిల్లా ఆదోని సబ్ కలెక్టర్గా పనిచేస్తున్న మౌర్య భరద్వాజ్ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ జేసీగా పనిచేస్తున్న అభిషేక్‌కుమార్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవోగా వీసి అండ్ ఎండి, ఏపీ మారిటైమ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం బదిలీ చేయడంతో నూతన జేసీగా మౌర్య భరద్వాజ్ బాధ్యతలు స్వీకరించారు.

వచ్చే 3 నుండి కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-హిందూపురం : మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాల కార్మికుల సమస్యలను గత రెండు సంవత్సరాలు నుండి పరిష్కరించ కుండా జాప్యం చేస్తున్నందుకు, ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాన్ని చేపట్టి చివరిగా నవంబర్ 3వ తేదీ నుండి సమ్మె చేపట్టనున్నట్లు, సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ద్వారా తెలియజేశార . ఈనెల 22న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా, గాంధీ విగ్రహానికి వినతిపత్రం, 25వ తేదీన బైక్ ర్యాలీ, 27 ఆర్డీ కార్యాలయాలు ముట్టడి, 29, 30 తేదీలలో సిడిఎం మంగళగిరి కార్యాలయం ముందు దీక్షలు నిర్వహించి, నవంబర్ మూడో తేదీ విధులు బహిష్కరించి సమ్మె కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి.బాబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చౌళూరు రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు లింగారెడ్డి, తాలుకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సిద్దగిరి, సురేష్, అధ్యక్షులు ముత్యాలప్ప, మున్సిపల్ ఇంజనీరింగ్ ఉపాధ్యక్షుడు రంజాని, సహాయ కార్యదర్శి నరేష్, మున్సిపల్ యూనియన్ పారిశుద్ధ్య విభాగపు నాయకులు బాలాజీ, సంజీవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే బిజీబిజీ

విశాలాంధ్ర - హిందూపురం : ఎమ్మెల్యే పద్మభూషణ్ లెజెండ్ నందమూరి బాలకృష్ణ ఆదివారం, సోమవారం నియోజక వర్గం పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ తుమ్మలకుంటలో అర్హత కలిగిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. తదనంతరం తన నివాసంలో మున్సిపాలిటీ అభివృద్ధి గురించి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసం వద్ద 69 మందికి రూ.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. సోమవారం హిందూపురం మండలం కిరికెర పంచాయతీ యస్.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.64 లక్షలతో నిర్మించిన తరగతి గదుల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఆ తర్వాత యన్.ఆర్.ఇ.జి.యస్. నిధులు ఒక కోటి రూపాయలతో బసవనపల్లి నుండి భరత్ నగర్ వరకు వేసిన బిటి రహదారి ప్రారంభోత్సవం రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. హిందూపురం రహమత్‌పురంలో వున్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో రూ.కోటి 20 లక్షలతో నిర్మించే అదనపు భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రాధాన్యత : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇందులో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ , బిటెక్ ఉన్నత చదువు చదువుకొనే ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు 2 లాప్ టాప్ లు, 10 మంది బధిరులకు 10 టచ్ ఫోన్‌లు, ఒక దివ్యాంగురాలికి వీల్ ఛైర్‌లను కలెక్టరు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ఒక మైలురాయి

విశాలాంధ్ర-కదిరి: మెగా డీఎస్సీ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచి పోతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో మెగా డీఎస్సీలో ఎంపికయిన ఉపాధ్యాయులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే మెగా డీఎస్సీ ద్వారా అతి తక్కువ రోజుల్లో, ఎక్కువ శాతం ఉపాధ్యాయులుగా నియామకం పొందారని వారందరు విధి నిర్వహణలో భాధ్యతగా పని చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు శైలజ, ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు సన్మానం

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని వంకరకుంట, రెడ్డికుంట తండా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జయరాంనాయక్, మని కుమారిని నల్లమాడ మండలం తరుపున కొత్త చెరువు మార్కెట్ యాడ్ డైరెక్టర్లగా ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా సోమవారం 30 పడకల ఆస్పత్రి డైరెక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో స్వాతి క్లినిక్ ఆవరణలో దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. పార్టీ కోసం కష్టపడితే సాధారణ కార్యకర్త కూడా ఎన్నెన్నో పదవులు పొందవచ్చన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు నారాయణస్వామి, ఆర్వి రమణ, గండోడి భాస్కర, ఎస్.కేశవరెడ్డి, ఓబుళపతి పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని కొంకల్లు గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి నిర్వహించారు. బోయ కుల బాంధవులు బంధుమిత్రులతో మహిళలతో పూల హారతులు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఒకప్పుడు హత్యలకు, దోపిడీలకు పాల్పడిన వ్యక్తి వాల్మీకి మహర్షిగా రూపొంది సంపూర్ణ రామాయణాన్ని రచించి లవ కుశలకు విద్యాభ్యాసం నేర్పిన వాల్మీకి జయంతి మా గ్రామంలో నిర్వహించడం సంతోషం అన్నారు.

కుటుంబ గొడవలతో
భర్త ఆత్మహత్య ప్రయత్నం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన ఓబుళపతి భార్య కోమలాదేవితో ఇంటి విషయంలో ఒకరినొకరు గొడవపడి, గొడవ సద్దు మనగపోవడంతో క్షణికావేశంలో ఓబుళపతి ఇంటి నుంచి బయలుదేరి కేతిరెడ్డి పై కాలనీ వద్ద సూపర్ వఛ్చెయిల్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్సలను అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య... పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కొండప్ప (47) ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కూలి మగ్గం వేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య వరలక్ష్మి తో పాటు ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైలు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు... పట్టణములోని గాంధీ నగర్ రైల్వే గేటు వద్ద వెంకటలక్ష్మి అనే ఓ వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో గాంధీనగర్ రైల్వే గేటు వద్ద దాటుతూ ఉండగా రైలు ఢీకొనడం జరిగింది. స్థానికులు వెంకటలక్ష్మిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మవరం రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్రంలో మద్యం ఏరులా పారుతోంది..

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలో మద్యం ఏరులా పారుతోందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం ఎక్సైజ్ కార్యాలయం ముందు నకిలీ మద్యం వ్యతిరేకంగా వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా ధర్మవరంలో కూడా కల్తీ మద్యం అధికంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మద్యం కుటీర పరిశ్రమగా మారిందని మండిపడ్డారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది అమాయకులు చనిపోతున్నారని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైసీపీ చూస్తూ ఊరుకోదని తెలిపారు.

సర్వీస్ రిజిస్టర్‌ల అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: యూటీఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, సుందరయ్య నగర్ నందు డీఎస్సీ - 2025 ద్వారా ఎంపికై, ధర్మవరం మున్సిపాలిటీ నందు నియమితులైన నూతన ఉపాధ్యాయులకు సేవా పుస్తకాలు (సర్వే రిజిస్టర్లు), యుటిఎఫ్ బ్యాగులను రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్ అందజేశారు. మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, డీఎస్సీ ద్వారా భర్తీ కాకుండా మిగిలి ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అవసరమైతే వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా అయినా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సి కమిటీ వేసి, మధ్యంతర భృతి వెంటనే 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ నాయకులు లక్ష్మయ్య, డా. రామకృష్ణ, రాంప్రసాద్, సాయి గణేష్, రామాంజనేయులు ధర్మవరం మండలం అధ్యక్షులు ఆంజనేయులు, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో సోమవారం రైతు సేవా కేంద్ర సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి, సహాయ గణాంక అధికారి గంగాధర్ ఆధ్వర్యంలో జరిగింది. సహాయ గణాంక అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025కు సంబంధించి పంట కోత ప్రయోగాలు చేయడం వలన దిగుబడి ఆధారిత బీమా పంటలకు కంది, వరి, మొక్కజొన్న, రాగి, ఆముదం పంటలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. కచ్చితమైన గణాంకాల ద్వారా దేశ జిడిపి, విదేశీ మారక విలువలు, ఎగుమతి దిగుమతులు, ధాన్యం సేకరణ గణాంకాల ప్రాముఖ్యత ఉందన్నారు వేరుశనగ రైతు భాస్కర్ రెడ్డి పొలంలో పంట కోత ప్రయోగం చేశారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 14, అక్టోబరు 2025

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి జిల్లా రఫీక్ అహ్మద్ కు 2,71,864 వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డి ఆంజనేయులుకు 41,240,పరిగి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన క్రిష్టప్పకు 1,76,919 రూపాయల చెక్కులను బాధితు లకు అందజేసిన మంత్రి సవిత. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

మురుగునీరు ప్రవాహానికి పరిష్కారం

అమ్మవారి పల్లి గ్రామంలో మురుగునీరు ప్రధాన రోడ్లపై ప్రవహిస్తుండగా ప్రజలు ,గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నామని మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నేడు నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మురళి ని మరియు ఏఏ సూర్య శేఖర్ ని పంపించి సమస్యకు గల కారణాలు తెలుసుకొని సమస్యను పరిష్కరించాలని మంత్రి సవిత ఆదేశించారు. ఈ సందర్భంగా వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు. నేషనల్ హైవే అధికారులు మాట్లాడుతూ త్వరలో కీయా పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి 30 కోట్ల రూపాయల నిధులతో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణముకు ప్రతిపాదనలు పంపామని, ప్రతిపాదనలు రాగానే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని, డ్రైనేజ్ కూడా శాశ్వత పరిష్కారం చూస్తామన్నారు. అదేవిధంగా డ్రైనేజీ గల తాత్కాలికంగా సమస్య లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ వీడి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణమునందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం పరిగి మండలం, నరసాపురం పంచాయతీ లోని కొత్తపల్లి, ముదిరెడ్డి పల్లి, బీరేపల్లి గ్రామాలకు చెందిని 8 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖల మంత్రిసవిత ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కన్వీనర్ గోవిందరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే మా ధ్యేయం..

మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగ రాగిణి

విశాలాంధ్ర-తాడిపత్రి: రైతు శ్రేయస్సే తమ ధ్యేయం అని మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగ రాగిణి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ రంగనాథ అధ్యక్షతన నూతన మార్కెట్ యార్డ్ బోర్డ్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని ఉద్దేశంతో భూమా నాగ రాగిణిని మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించామన్నారు. నూతనంగా ఎన్నికైన భూమా నాగ రాగిణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవి తనకు అప్పజెప్పినందుకు జెసి.అస్మిత్ రెడ్డి, జెసి ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ అంటే రైతులకు సేవ చేసినట్లే అని, తన వంతు కృషిగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, రైతు అభివృద్ధి చెందడానికి తన వంతు సేవ చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా నాగ రాగిణి, వైస్ చైర్మన్ గా పరిమి శ్రీహరి, కమిటీ మెంబర్లుగా బిజెపి రూరల్ అధ్యక్షుడు శేష నంద రెడ్డి, శ్రీదేవి, సీతమ్మ తదితర కమిటీ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి...

ఉరవకొండ : జిల్లాలో గిరిజన గురుకులంలో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిసిఓ రామ్మోహన్‌కు బంజారా సంఘం ప్రతినిధి ఎస్‌కే సుబ్రహ్మణ్యం నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం వజ్రకరూరు మండలం రాగులపాడు గిరిజన గురుకులన్నీ డిసిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిఓ ను బంజారా సంఘం నాయకులు కలిసి సమస్యలపై చర్చించారు గిరిజన గురుకులం పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

మండలాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

విశాలాంధ్ర-రాప్తాడు : మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రోత్సాహంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని టీడీపీ మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండల ప్రజా పరిషత్తుకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 6 లక్షల నిధులు మంజూరు కావడంతో బుక్కచెర్ల గ్రామంలో బీటీ రోడ్డు వేయడానికి, అదేవిధంగా ఉపాధి హామీ పథకం నిధుల కింద మంజూరైన రూ.11 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, జేఈ జె.ఆర్.వి కిషోర్, ఏపీఓ సావిత్రి, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి సోమర నారాయణ స్వామి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కణేకల్లు: స్థానిక గ్రామపంచాయతీ ఎంపీడీవో ఆఫీస్ లో లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి మెయిన్ బజార్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని కొన్ని వాటికి లేకుండా చేశారని దీన్ని ప్రజలు చాలా సంతోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం వారు గ్రామపంచాయతీ కార్యాలయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టపాసు దుకాణాల స్థలం పరిశీలన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని టపాసులు విక్రయిదారులు దుకాణాల స్థలాలను సోమవారం తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి , అగ్నిమాపక అధికారి (సీఐ) మోహన్ బాబు లు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక టపాకాయలు విక్రయ దారుల దుకాణాలకు యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా, రాయల చెరువు గ్రామంలో రైల్వే గేట్ సమీపంలో స్థలాలను పరిశీలించి దుకాణాల వద్ద ప్రమాదం జరిగితే మంటలు ఆర్పేందుకు అనుగుణంగా ఇసుక, నీళ్ల డ్రమ్ములు బకెట్లు, మంటలు ఆర్పేందుకు అవసరమైన సిలిండర్లు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంగడి అంగడికి 3 మీటర్ల దూరం ఉండాలని, దుకాణాలకు ఐరన్ రేకులను వాడాలని అధికారులు ప్రతాప్ రెడ్డి మోహన్ బాబుని సూచించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిష్టప్ప వున్నారు.

బెల్ట్ షాపులు అరికట్టకపోతే దాడులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కల్తీ మద్యాన్ని, బెల్ట్ షాపులను అరికట్టాలని లేని పక్షంలో దాడులు చేస్తామని కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హెచ్చరించారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ సొంత డబ్బులు, సొంత నిధులు అని డబ్బా కొడతారు కానీ నిజంగా పేదవాడి సొంత డబ్బులు మద్యం ద్వారా ఎమ్మెల్యేలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు చేరడం నిజమా కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, వైసీపీ నాయకులు దొడగట్ట నారాయణ, సుధీర్, కృష్ణమూర్తి, గోపారం శ్రీనివాసులు, గుద్దెళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

ప్రహరీకి నోచుకోని గ్రంథాలయం

విశాలాంధ్ర - నార్పల: గ్రంథాలయానికి ప్రహరీ గోడ, టాయిలెట్ నిర్మించాలని డిప్యూటీ ఎంపీడీవో శైలజ రాణికి గ్రంథాలయం రికార్డ్ అసిస్టెంట్ ఏ.కావేరి,పలువురు అధికారులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో విలేకరి అజాద్ లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు వెంకటేష్, పలువురు పాల్గొనారు.

17న సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 17వ తేదీన శుక్రవారం ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం నందు జరుగుతుందని ఎంపిడిఓ రవి ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా శాఖలపై సమీక్ష జరుగుతుందని అధికారులు అందరూ సమగ్ర నివేదికతో హాజరుకావాలని సూచించారు. సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి హాజరుకావాలని కోరారు.

డాక్టరేట్ హనుమంత రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం ఎంపీడీవో దాస నాయక్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన హనుమంతరెడ్డికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు మండల కన్వీనర్ కాద లూరు మోహన్ రెడ్డి, యు ఓపి ఆర్ డి యోగానంద పరిపాలన అధికారి బలరాం రావు. సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి టైపిస్ట్ రాఘవన్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-పామిడి: డిమాండ్ల సాధన కోసం గత 15 రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న వైద్యాధికారులకు మద్దతుగా ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) సిబ్బంది సోమవారం విధులు నిర్వహిస్తూనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా సమస్యను వెంటనే పరిష్కరించి, డాక్టర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాన్నారు

నకిలీ మద్యం సూత్రధారులు పాత్రధారులు టీడీపీ నాయకులే

మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్

విశాలాంధ్ర-శింగనమల: నకిలీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిలీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, నినాదాలు చేశారు. ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్న కూటమి నాయకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ సునీత రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ,నకిలీ మద్యం తయారీ వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కూటమి నాయకులే అక్రమ మద్యం తయారీలో పాలు పంచుకుంటున్నారని, దానిని దాచిపెట్టడానికి పెద్దలుడ్రామాలు ఆడుతున్నారని,ఆయన విమర్శించారు.ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. పద్ధతిగా వ్యవస్థీకృతంగా మాఫియా నడుపుతోంది. ఆ మాఫియాలో ఉన్న వారంతా టీడీపీ నాయకులేనని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, గత ప్రభుత్వ మద్యం విధానాలన్నింటినీ రద్దు చేసి మద్యం షాపులన్నింటినీ తన మాఫియాకు అప్పగించారన్నారు. షాపులన్నింటినీ తమ ముఠాలకు ఇచ్చి, పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇచ్చారు. చివరకు బెల్టు షాపులనూ మద్యం మాఫియా చేతుల్లో పెట్టారు. అంటే నకిలీ మద్యం వాళ్లే తయారు చేసి, తమ షాపుల ద్వారా అమ్మిస్తున్నారు. ఇదే ఇప్పుడూ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. నకిలీ మద్యం బకాసురులపై విచారణ జరిపి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తేజశ్వినికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం ఎమ్మెల్యే లెజెండ్ నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె తేజశ్విని, రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికై జిల్లా సభ్యుల అభినందనలు అందుకున్నారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ సమావేశంలో తేజశ్వినిని అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణ, కార్యదర్శి శివకుమార్, నళినిలు కలిసి తేజశ్వినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అభినందనలు స్వీకరించి మాట్లాడుతూ, ప్రాచీన క్రీడ అయిన ఆర్చరీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తేజశ్విని హామీ ఇచ్చారు. ఆమె రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వటంతో శ్రీ సత్యసాయి జిల్లా ఆర్చరీ కోచ్ జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

బ్రాండ్ మద్యంకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపురం నియోజకవర్గంలో నారా వారి కల్తీ యన్ బ్రాండ్ మద్యంకు వ్యతిరేకంగా నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపక, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశి, ఎక్సైజ్ సీ ఐ. లక్ష్మి దుర్గయ్య కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ బడులు గుడులు అని తేడా లేకుండా ప్రతి పల్లెలో, వార్డులలో బెల్ట్ షాపును కూటమి ప్రభుత్వం నాయకులు నిర్వహిస్తున్నారు. మహిళలు ఇంటిలో నుంచి బయటికి రావాలంటే బిక్కుబిక్కుమని భయంతో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి నష్టె చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని, రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారు. దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు.

ఉషమ్మ కల్లు గీత కార్మికుల మద్యం దుకాణం మీద కక్ష ఎందుకమ్మా..

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని రాంపురం లో ఉన్న మద్యం దుకాణం మాకు కల్లుగీత కార్మికుల కోటా లో వచ్చింది, మీరు మంత్రి సవితమ్మ సొంత ఊరు అంటున్నారు, మంత్రికి వైన్ షాప్ కు సంబంధం లేదు, మాది కూడా రాంపురం పంచాయతీ మా దుకాణం రూరల్ కోట జీవిత కార్మికుల కోసం కేటాయించిన నందున మాకు వైన్ షాప్ వచ్చింది ఈ మద్యం దుకాణాన్ని టౌన్ లో పెట్టకూడదు కావున గ్రామీణ ప్రాంతమైన రాంపురంలో ప్రభుత్వ నియమ నిబంధనలు కనుగుణంగా నిర్వహిస్తున్నాము,మీ వైసీపీ ప్రభుత్వం లో ఇదే రాంపురం పంచాయతీలో కర్ణాటక దొంగ మందు అమ్మి లక్షలు సంపాదించారు అప్పుడు కనపడలేదా మీకు, మంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేకపోతే రాజకీయాలు వదిలేయండి అన్నారు. ఖబర్దార్ ఉషమ్మ ఇంకొకసారి మా కల్లుగీత కార్మికులని కించపరిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

వారాంతపు సంతవేలం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాళ్ గ్రామంలో మంగళవారం కాయగూరలు వారంతపుసంత వేలంపాట పాత పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన్నవారు ముందుగా రూ.5 వేలు చెల్లించి వేలంపాటలు పాడవచ్చన్నారు.

ప్రేమ్ కుమార్‌కు డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సాకే ప్రేమ్ కుమార్ కు డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి లభించి సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యారు. ఉద్యోగ ప్రారంభంలో విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (వీడీఓ)గా విధుల్లో చేరారు.. దాదాపు 23 ఏళ్ల పాటు గ్రేడ్-1పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి అందరి మన్ననలను పొందారు. ప్రేమ్ కుమార్ కు పదోన్నతి రావడంపై ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, ఇతర మండలాధికారులు పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: డీఎస్సీ 2025లో భాగంగా కేటాయించిన ఉపాధ్యాయులు సోమవారం ఆయా పాఠశాలలకు జాయిన్ అవ్వడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలకు ముగ్గురు సెకండరీ గ్రేడ్ టీచర్లు ఉన్నత పాఠశాలలో ఖాళీలు ఉన్న 49 మంది స్కూల్ అసిస్టెంట్లు జాయిన్ అవ్వడం జరిగింది . మండల విద్యాశాఖ అధికారులు యూ వీరన్న, వి.మల్లికార్జునలు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను జాయిన్ చేసుకున్నారు.

ఎఫ్‌సీఐ గోడౌన్లో సమస్యలపై వినతి

విశాలాంధ్ర-గుంతకల్లు: ఎఫ్‌సీఐ గౌడన్లో సమస్యలపై పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కు వనగుంది విజయలక్ష్మి సోమవారం వినతి పత్రం అందించారు. విజయవాడ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ లో ఎఫ్సీఐకి సంబంధించిన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది .ఈ ఈ కార్యక్రమానికి ఎఫ్‌సిఐ ఏపీ డైరెక్టర్లు పాల్గొన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డైరెక్షన్ ఎఫ్సీఐ కన్సల్టింగ్ కమిటీ డైరెక్టర్ వనగుంది విజయలక్ష్మి హాజరై ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎఫ్సీఐ గౌడన్‌ల సమస్యలపై అలాగే మిల్లర్ల మరియు రైతుల యొక్క సమస్యలను ఎఫ్సిఐ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తో మరియు ఎఫ్సీఐ జిఎం వీ.కే యాదవ్‌కి వివరించడం జరిగిందినీ అన్నారు. వారు అనుకూలంగా స్పందించారని తెలిపారు. సమావేశంలో ఎఫ్సీఐ డైరెక్టర్లు, ఎఫ్‌సిఐ అధికారులు, ఏపీ ఎస్ .సి .ఎస్. సి .ఎల్ అధికారుల పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కదిరిదేవరపల్లి- తిరుపతి వెళ్లే ప్యాసింజర్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు రైలు కింద పడ్డ తిప్పేస్వామి (58) తీవ్ర గాయాలపాలయ్యాడు. సోమవారం మధ్యాహ్నం కళ్యాణదుర్గం రైల్వే స్టేషన్ లో జరిగిన ఈ సంఘటనలో కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తిప్పేస్వామికి రెండు కాళ్లు, చెయ్యి పూర్తిగా దెబ్బతిన్నాయి. తీవ్ర గాయాల పాలైన తిప్పేస్వామిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

14మంది ఉపాధ్యాయులు చేరిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: 2025 డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన 14 మంది ఉపాధ్యాయులు సోమవారం కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో సతమతమవుతుండగా ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు చొరవతో 14 మంది కొత్త డీయస్సి ఉపాధ్యాయులను తీసుకురావడంలో సఫలం పొందారు. నూతన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా కళాశాల వాణిజ్య అర్థశాస్త్ర విభాగాలు డా.యు.రాఘవేంద్ర ప్రసాద్, హర్ష టయోటా కంపెనీ మేనేజర్ డి.ఎల్.వి. గంగిరెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డా.లక్ష్మయ్య తగ్గిన జిఎస్టి ధరలు వాటి అమలు వినియోగదారులు కలిగే లాభాల గురించి విద్యార్థులకు వివరించారు.

కోటి సంతకాలతో కూటమి కుట్రలకు చెక్

విశాలాంధ్ర-శింగనమల: ప్రభుత్వ మెడికల్‌కళాశాలలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్సార్సీపీ చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి, కొరివిపల్లి, అలంకరాయణపేట, జులాకాలువ, జలాలపురం గ్రామాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి అంగన్‌వాడీల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కదిరి: మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి అంగన్వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆర్ అండ్ బి కార్యాలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందచేసిన అనంతరం ఏఐటియుసి నాయకులు మధునాయక్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి మాబున్నిసా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని కోరినా పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మా కళను నెరవేర్చి ందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమా సుశీల, లక్ష్మీదేవి, భాగ్య శారద తదితరులు పాల్గొన్నారు.

తిమ్మమ్మ మర్రిమాను సందర్శన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: తిమ్మమ్మ మర్రిమాను మహా వృక్షాన్ని పివికెకె పీజీ వృక్షశాస్త్రం విద్యార్థులు సందర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద వటవృక్షం (బన్యాన్ ట్రీ) తిమ్మమ్మ మర్రిమాను ఐదు ఎకరాలలో విస్తరించి ఉండటం.. ప్రకృతి సంపద, జీవ వైవిధ్యాన్ని పరిశీలించడం, పరిశోధాత్మకంగా అధ్యాయం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని విద్యార్థులు పేర్కొన్నారు, వారసత్వ సంరక్షణను, వాస్తవిక అన్వేషణ, పర్యావరణ విలువలను పెంపొందించుకునేందుకు విద్యార్థుల ఉజ్వల భవితకు తోడ్పాటు అందిస్తుందని అధ్యాపకుడు డా.పుల్లన్న తెలిపారు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక పురపాలక సంఘం, లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్, లేబర్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని కొన్ని వాటికి లేకుండా చేశారని దీన్ని ప్రజలు చాలా సంతోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో లేబర్ డిపార్టుమెంటు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా మహిళా సంఘాలు, సచివాల సిబ్బంది. పాలొన్నారు.

కలశాల ప్రతిష్టను విజయవంతం చెయ్యండి

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం దేవస్థానం నాలుగు దిక్కుల కలశాల ప్రతిష్టను విజయవంతం చేయాలని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. కసాపురం దేవస్థానంలో సోమవారం విలేకరుల తో ఆయన దేవస్థానం ఈవో విజయ రాజుతో కలసి మాట్లాడారు. నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రధాన రాజగోపురం మినహా ఇతర నాలుగు గోపురం నిర్మించి దాదాపు 20 సంవత్సరాల పైబడినది. వాటిపైన నేటికీ కలశ ప్రతిష్ట చేయలేదని, గ్రామస్తుల శ్రేయస్సు కొరకు ఈనెల 29 30 31 తేదీల్లో కలశ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ మూడు రోజులు కసాపురం గ్రామ ప్రజలు ఒక పండగ లాగా జరుపుకోవాలని అన్నారు. 29వ తేదీన ఊరేగింపు 30 31 తేదీలలో శాంతి హెూమం జరుగునని అన్నారు. ఈ మూడు రోజులు 27 కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, బండారు ఆనంద్, సొసైటీ అధ్యక్షుడు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, కౌన్సిలర్ సుధాకర్ పాల్గొన్నారు.

13 నుండి 17 వరకు వారోత్సవాలు

విశాలాంధ్ర-అనంతపురం: మెడికల్ కళాశాలలో అక్టోబర్ 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాలనుమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ సోమవారం ప్రారంభించారు. అవగాహన కార్యక్రమాన్ని కార్డియో పల్మనరీ అనస్థీషియా ప్రధాన విభాగాధిపతి ఆచార్య ఏ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని సి. పి.ఆర్ ద్వారా కాపాడితే వారి కుటుంబానికి ఎంతో మేలు చేసినట్లు ఉంటుందన్నారు. మెదడుకు రెండు నుంచి మూడు నిమిషాలు వరకు ప్రాణ వాయువు అందకపోయినా కోలుకోలేని నష్టం వాటిల్లుతుంది కావున ఆ సమయం లో తక్షణమే సి.పి.ఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. కార్యక్రమం లో అనస్థీషియా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ మధుసూదన్, శ్రీహరిబాబు,ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ మనోహర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ సుమన్ గోపీచంద్,డాక్టర్ లలిత భవాని పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల సంక్షేమమే సహకార సంఘాల దేయమని. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలిపారు. మండల పరిధిలోనే తలమర్ల సహకార సంఘం నూతన అధ్యక్షులుగా గోపాలరెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా సహకార సంఘాలకు నిధులను నేరుగా అందించడం జరుగుతుందని రైతుల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు వీటి నుండి రైతులకు పంట రుణాలు ఎరువులు మందులు అందించి వీటి బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అప్పులు పాలుకావడంతో అభివృద్ధి కుంటుబడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర రాజధాని అభివృద్ధికి పోలవరానికి నిధులు కేటాయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయడం ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నరన్నారు. అనంతరం సహకార సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు జయచంద్ర, నరసింహులు, సభ్యులతో సీఈవో ప్రతాపరెడ్డి, ప్రమాణ స్వీకారం చేయించారు.